నివేదించదగినది

భారత అత్యునత న్యాయస్థానం
క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి

క్రిమినల్ అప్పీల్ నం. 1963-64/2023
(SLP (Crl.) నం. 4212-4213/2019 నుండి ఉద్భవించింది)

గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం. etc. .... **అప్పీలుదారులు**

వర్సెస్

చూడామణి పరమేశ్వరన్ అయ్యార్, etc .... **ప్రతివాదులు**

తీర్పు

1. అనుమతి మంజూరు చేయబడింది.

2. దాదాపు ఆరు నెలలుగా తన క్లయింట్లు తనతో అందుబాటులో లేనందున ఈ కోర్టుకు సహాయం చేసే స్థితిలో లేనని వ్యక్తిగత ప్రతివాదుల (మదింపుదారులు) తరపు న్యాయవాది తెలియచేసినారు.

3. పైన పేర్కొన్న దృష్ట్యా, వ్యక్తిగత ప్రతివాదుల కోసం హాజరైన న్యాయవాది నుండి మాకు ఎటువంటి సమర్పణల అందుబాటు లేదు.

4. గుజరాత్ రాష్ట్రం తరపు న్యాయవాది శ్రీ కను అగర్వాల్ వాదనలు విన్నాము.

5. కేంద్ర ఎక్సైజ్ చట్టం, 1944 (సంక్షిప్తంగా "చట్టం 1944")లోని సెక్షన్ 145 కింద ప్రతివాదులకు 31.10.2018తేదీన సమన్లు జారీ చేసినట్లు రికార్డుల్లోని ఆధారాలను బట్టి తెలుస్తోంది, ఫైనాన్స్ యాక్ట్, 1994 యొక్క సెక్షన్ 83 మరియు సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ యాక్ట్, 2017 (సంక్షిప్తంగా "CGST యాక్ట్, 2017") యొక్క సెక్షన్ 70 ద్వారా సేవా పన్నుకు వర్తించే విధంగా, ఒక M/s అయ్యర్ ఎంటర్ప్రైజ్ ముంద్రా కచ్ పై విచారణకు సంబంధించి, విచారణ కోసం హాజరుకావాలని పిలుపునిచ్చింది. వస్తువులు మరియు సేవా పన్ను బాధ్యత/ఆర్థిక చట్టం, 1994 మరియు CGST చట్టం, 2017 నిబంధనల

ఉల్లంఘనకు సంబంధించి, ఆరోపించిన ఎగవేతలకు సంబంధించి ప్రతివాదులను ప్రశ్నించాలని సంబంధిత అధికార యంత్రాంగం కోరుతోంది.

6. సమన్లు అందిన వెంటనే, ప్రతివాదులు, ఆ శాఖ సంబంధిత అధికారుల చే అరెస్టుకు అనుమానించారు.

7. పైన పేర్కొన్న అటువంటి పరిస్థితులలో, ప్రత్యేక క్రిమినల్ అప్లికేషన్ నం. 11010/2018 మరియు 11076/2018 అనే రెండు రిట్ దరఖాస్తులు హైకోర్టు ముందు దాఖలు చేయబడ్డాయి. రెండు రిట్ దరఖాస్తులు 24.12.2018 తేదీనాటి సాధారణ ఉత్తర్వు ద్వారా పరిష్కరించబడ్డాయి. ఆక్షేపిత ఉత్తర్వు యొక్క సంబంధిత భాగం ఇలా ఉంది:–

> *"7. పిటిషనర్లు న్యాయనిర్ణయ ప్రక్రియ ద్వారా తమకు సహాయం పొందాలని కోరుకునే అభ్యర్థన యొక్క స్వచ్ఛంద స్వభావాన్ని పరిగణనలోకి తీసుకొని, వారు తమ కేసును సంబంధిత అథారిటీ ముందు వాదించండి అని, సంబంధిత అథారిటీ దానిని 8 వారాల వ్యవధిలో పూర్తి చేయాలని, తీర్పు ప్రక్రియ పూర్తయిన తర్వాత ఏదైనా ఆందోళన అవసరం ఉంటే, వారు తమ బాధ్యతను నెరవేర్చడానికి సిద్ధంగా లేకపోతే, అవసరమైన చర్యలు తీసుకోవడానికి వారికి మరో రెండు వారాల అవకాశం ఇవ్వవచ్చుఅని, పిటిషనర్లు సంబంధిత పోలీస్ స్టేషన్ ముందు 11/01/2019 లేదా అంతకు ముందు హాజరు కావాలి.*
>
> *పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత దరఖాస్తులు పరిష్కరించబడతాయి. ప్రత్యక్ష సేవ అనుమతించబడుతుంది."*

8. హైకోర్టు జారీ చేసిన పైన పేర్కొన్న ఉత్తర్వుపై, గుజరాత్ రాష్ట్రం అసంతృప్తిగా ఉండి, ప్రస్తుత అప్పీలు ల తో ఈ కోర్టు ముందు ఇక్కడ ఉంది.

9. 29.04.2019న తొలిసారిగా, ఈ కేసును విచారణకు స్వీకరించిన హైకోర్టు, నోటీసులు జారీ చేసింది. నోటీసు జారీ చేస్తూ, తీర్పు ప్రక్రియను ఎనిమిది వారాల వ్యవధిలో పూర్తి చేయాలని హైకోర్టు జారీ చేసిన ఆదేశాలపై ఈ కోర్టు స్టే విధించింది.

10. గుజరాత్ రాష్ట్రం తరపున హాజరైన న్యాయవాది, ప్రతివాదులలో ఒకరికి 14 సమన్లు జారీ చేసినట్లు ఎత్తి చూపారు. ఒక్కసారి మాత్రమే, ప్రతివాదులలో ఒకరు విచారణ నిమిత్తం హాజరయ్యారు. ఆ తర్వాత, ప్రతివాదులెవరూ అథారిటీ ముందు హాజరుకాలేదు. ఇప్పటికి ఐదేళ్లు గడుస్తున్నా ఇంకా విచారణ పెండింగ్ లో ఉంది. ప్రతివాదులను విచారించిన తర్వాతే,

అక్రమాలు జరిగాయో లేదో ఆ శాఖ నిర్ధారించగలదని, దాని ఆధారంగా ఫిర్యాదు దాఖలు వంటివి తదితర భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని ఆయన పేర్కొన్నారు.

11. ప్రతివాదులు దాఖలు చేసిన రెండు రిట్ దరఖాస్తులను హైకోర్టు పరిష్కరించిన తీరుతో మాకు సమ్మకం లేదు. ప్రతివాదులు సమన్లను గౌరవించాలని, విచారణ కోసం అథారిటీ ముందు హాజరుకావాలని భావించాము.

12. GST చట్టం కింద ఒక వ్యక్తిని సాధికారత కలిగిన అధికారం ద్వారా అరెస్టు చేసే అధికారం చట్టబద్ధమైనదిగా పేర్కొనవచ్చు మరియు సాధారణంగా రిట్ కోర్టు అటువంటి అధికారాన్ని ఉపయోగించడంలో జోక్యం చేసుకోకూడదనేది బాగా పరిష్కరింపబడిన అంశం. సెక్షన్ 132లోని సబ్-సెక్షన్ (1) లోని క్లాజ్ (a) లేదా క్లాజ్ (b) లేదా క్లాజ్ (c) లేదా క్లాజ్ (d) లో పేర్కొన్న ఏదైనా నేరం చేశాడని విశ్వసించడానికి కమిషనర్ లేదా అతని ప్రతినిధికి కారణాలు ఉన్న సందర్భాల్లో మాత్రమే అటువంటి అరెస్టు అధికారాన్ని ఉపయోగించవచ్చు, ఇది సెక్షన్ (1) లేదా (2) లేదా సబ్-సెక్షన్ (1) లేదా సబ్-సెక్షన్ (2) కింద శిక్షార్హమైనది.

13. *యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ పదం నారాయణ్ అగర్వాల్ మరియు ఇతరులు* (2008) 13 SCC 305 కేసులో, (ఇది కస్టమ్స్ చట్టం కింద అరెస్టు చేయడానికి కస్టమ్ అధికారుల అధికారాలకు అనుగుణంగా ఉంది) అటువంటి చట్టబద్ధమైన అధికారాలను, బాహ్యంగా కనిపించే నేరం యొక్క నిష్పాక్షిక వాస్తవాల ఆదారంగా ఉపయోగించాలి మరియు అరెస్టు చేయబడాలిసిన వ్యక్తి అటువంటి నేరానికి పాల్పడినట్లు సంబంధిత అధికారికి నమ్మకమైన ఒక కారణం ఉండాలి అని తీర్మానించింది

14. సాధారణంగా అరెస్టు చేయడానికి ముందు కోర్టు ఎటువంటి షరతులు విధించకూడదని, *పదమ్ నారాయణ్ అగర్వాల్* (సుప్రా)లో ఈ కోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. అరెస్టు చేయడానికి ముందు ఏవైనా షరతులు విధిస్తే, ఉదాహరణకు సంబంధిత వ్యక్తికి ముందస్తు సమాచారం ఇవ్వడం మొదలైనవి, చట్టపరమైన నిబంధనలు పనికిరానివి, అసంబద్ధమైనవి మరియు అర్థరహితమైనవిగా మారతాయి.

15. *పదమ్ నారాయణ్ అగర్వాల్* (సుప్రా) విషయంలో ఈ కోర్టు ఇచ్చిన నిర్ణయం యొక్క వరుసగా 44 మరియు 45 పేరాల్లో చేసిన పరిశీలనలు ముఖ్యమైనవి, అవి ఈ విధంగా చదవబడ్డాయి:-

"44. ఈ కేసులో, ప్రతివాదులకు చట్టంలోని సెక్షన్ 108 కింద సమన్లు జారీ చేసి, వారి వాంగ్మూలాలను నమోదు చేశారు. హైకోర్టు ఆ వాస్తవాన్ని గ్రహించి, గుర్తించింది. అందువల్ల, ప్రస్తుత పరిస్థితుల్లో, ముందస్తు బెయిల్ కోసం వచ్చిన దరఖాస్తులు తొందరపాటు చర్యేనని అభిప్రాయపడింది. తదనుగుణంగా, కస్టమ్స్ అధికారుల ముందు హాజరుకావాలని, ప్రతివాదులను ఆదేశించడం ద్వారా పరిష్కరించబడింది. అయితే కోర్టు అక్కడితో ఆగలేదు. దరఖాస్తుదారులపై (ఇందులో ప్రతివాదులు) కస్టమ్స్ అధికారులు ఏదైనా నాన్ బెయిలబుల్ నేరాన్ని కనుగొన్నప్పటికీ, వారికి పది రోజుల ముందస్తు నోటీసు లేకుండా వారిని అరెస్టు చేయరాదని పేర్కొంది.

45. మా తీర్పులో, వాస్తవాల ఆధారంగా మరియు ప్రస్తుత కేసు యొక్క పరిస్థితులలో, పై ఆదేశాలలో ఏదీ చట్టబద్ధమైనది, చెల్లుబాటు అయ్యేది లేదా చట్టానికి అనుగుణంగా లేదని చెప్పలేము. మొదటిది, హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వు గురుబక్ష్ సింగ్ లోని ఈ కోర్టు యొక్క రాజ్యాంగ ధర్మాసనం ప్రకారం, ఏదైనా నాన్ బెయిలబుల్ నేరానికి సంబంధించి ప్రతివాదులకు రక్షణ కల్పించడానికి ప్రయత్నిస్తుంది. రెండవది, పది రోజుల ముందు నోటీసు ఇవ్వాలని షరతు విధించడం ద్వారా, నాన్-బెయిలబుల్ నేరానికి పాల్పడినట్లు చెప్పబడిన వ్యక్తిని అరెస్టు చేయడానికి చట్టబద్ధమైన అధికారాన్ని ఉపయోగించకుండా కస్టమ్స్ అధికారుల అధికారాన్ని చట్టవిరుద్ధంగా అడ్డుకుంటుంది, చట్టం జోక్యం చేసుకుంటుంది మరియు తగ్గిస్తుంది. కస్టమ్స్ అధికారులకు జారీ చేసిన ఆదేశాల మేరకు హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఆమేరకు, పక్కన పెట్టడానికి బాధ్యత వహిస్తుంది మరియు ఇందుమూలంగా రద్దు చేయబడింది."

(ప్రాధాన్యత ఇవ్వబడింది)

16. ఈ విధంగా, చట్టం యొక్క స్థానం ఏమిటంటే, CGST చట్టం, 2017లోని సెక్షన్ 69 కింద ఎవరైనా అతని వాంగ్మూలమును నమోదు చేయడానికి సమన్లు జారీ చేసినట్లైతే, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1908లోని సెక్షన్ 438లోని నిబంధనలను అమలు చేయడం సాధ్యం కాదు. CGST చట్టం, 2017లోని సెక్షన్ 69(1) కింద అరెస్టు చేసే అధికారానికి ముందు ఎటువంటి ప్రథమ సమాచార నివేదిక (FIR) నమోదు చేయబడదు మరియు అటువంటి పరిస్థితులలో, సమన్లు పొందిన వ్యక్తి ముందస్తు బెయిల్ కోసం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 438ని అమలు చేయలేరని మేము చెబుతున్నాము. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టు అధికార పరిధిని కోరడం ద్వారా, సమన్లు పొందిన వ్యక్తి విచారణకు ముందు

అరెస్టు నుండి రక్షణ పొందగల ఏకైక మార్గం. నిస్సందేహంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద హైకోర్టు ను ఆశ్రయించడం. నిర్వివాదంగా ప్రతివాదులు రెండు క్రిమినల్ పిటిషన్లు దాఖలు చేయడం జరిగింది. వాటి ద్వారా ప్రతివాదులు కోరింది ఏమిటంటే, GST చట్టం, 2017 లోని సెక్షన్ 69 (1) అందించిన అధికారాన్ని ఉపయోగించి, వారిని అరెస్టు చేయవద్దని అప్పీలుదారుకు ఆదేశాలు జారీ చేయలి అని . , అది, ముందస్తు బెయిలు కోసం చేసే అభ్యర్థనలో కీలకమైన సారాంశం. అయితే, మేము పైన వివరించినట్లుగా, సమన్ల దశలో, సమన్లు జారీ చేయబడిన వ్యక్తి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 438 ను ఆశ్రయించలేరు.

17. కర్తార్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్, (1994) 3 SCC 569 కేసులో సందేహానికి తావు లేకుండా, నిర్బంధానికి ముందు రక్షణ కోసం అభ్యర్దన అనేది చట్టబద్ధమైన హక్కుకాదు లేదా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19 మరియు 21 కింద హామీ ఇవ్వబడని హక్కు అని పేర్కొంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం ముందస్తు అరెస్టు రక్షణ కోసం దాఖలు చేసిన దరఖాస్తును, హైకోర్టు స్వీకరించడానికి ఎటువంటి అడ్డంకి లేదని, ఈ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడినప్పటికీ, అటువంటి అధికారాన్ని పొదుపుగా ఉపయోగించాలని అభిప్రాయపడింది. ముందస్తు బెయిల్ కోసం వేసిన పిటిషన్ మరియు అరెస్ట్ చేయవద్దని అధికారిని ఆదేశించే పిటిషన్ మరియు మాండమస్ రిట్ మధ్య ప్రాథమిక వ్యత్యాసం ఉంది. చట్టబద్ధమైన లేదా ఇతర విధులను నిర్వర్తించమని బలవంతం చేయడానికి మాత్రమే, మాండమస్ రిట్ ఉంటుంది. ఒక అధికారి తన చట్టబద్ధమైన విధులను నిర్వర్తించకుండా నిరోధించడానికి మాండమస్ రిట్ జారీకాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినప్పుడు, కేసు యొక్క వాస్తవాన్ని పరిశీలించడం మరియు *కర్తార్ సింగ్* (సుప్రా) లో సూచించిన విధంగా రిట్ దరఖాస్తుదారుడి కేసు అసాధారణ కేసుల కేటగిరీ కిందకు వస్తుందో లేదో నిర్ధారించాల్సిన బాధ్యత రిట్ కోర్టుపై ఉంటుంది. రిట్ కోర్టు, మాండమస్ యొక్క రిట్ జారీ చేయడం ద్వారా, కాంపిటెంట్ అథారిటీ లేదా సరైన అధికారి వారి చట్టబద్ధమైన విధులను నిర్వహించకుండా అడ్డుకుంటున్నారా లేదో కూడా నిర్ధారించాలి.

18. పైన పేర్కొన్న సందర్భంలో, తెలంగాణ హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును మనం ప్రస్తావించవచ్చు, దానిని ఈ న్యాయస్థానం చివరకు స్పెషల్ లీవ్ పిటిషన్ (Crl.) నెం.4430/2019, 27.05.2019 తేదీనాటి ఉత్తర్వులో ధృవీకరించింది. పి.వి.రమణారెడ్డి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా రిట్ పిటిషన్ నెంబరు 4764/2019, అనుబంధ పిటిషన్ల విషయంలో 2019 ఏప్రిల్ 18న తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తున్నాం. హైకోర్టు చేసిన కొన్ని

ముఖ్యమైన పరిశీలనలు ఉన్నాయి మరియు మేము ఆ పరిశీలనలతో, పూర్తిగా ఏకీభవిస్తున్నాము. CGST చట్టం–2017లోని సెక్షన్ 69(1) మరియు సెక్షన్ 132లో కొన్ని అసంబద్ధతలను గుర్తించిన నేపథ్యంలో, హైకోర్టు ఆ పరిశీలనలు చేసింది. సంబంధిత పరిశీలనలను మేము ఇక్కడ ఉదహరిస్తున్నాము:–

> *"34. CGST చట్టం, 2017 అనేది (1) నేరాలుగా పరిగణించబడే చర్యలకు సంబంధించి పూర్తి నియమావళి అయితే, (2) ప్రాసిక్యూషన్ ప్రక్రియ మరియు (3) దోషిగా తేలిన తర్వాత శిక్షకు సంబంధించి, ఒక వ్యక్తిని అరెస్టు చేయమని ఆదేశించే పోలీసు అధికారి కాని కమిషనర్ యొక్క అధికారం కూడా చట్టంలో ఉన్న చిరానుభవము నుండి కలుగు హక్కు నుండి ఉద్భవించాలి. CGST చట్టం 2017లోని సెక్షన్ 69(1) ప్రకారం కాగ్నిజబుల్ మరియు నాన్–బెయిలబుల్ నేరానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయాలని ఆదేశించే అధికారాన్ని కమిషనర్కు స్పష్టంగా వివరించారు. అందువల్ల, CGST చట్టం, 2017 లోని CGST చట్టంలోని సెక్షన్ 132 లోని సబ్–సెక్షన్ (1) లోని క్లాజులు (f) నుండి (l) వరకు పేర్కొన్న నేరాలకు, ఏవి అయితే నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ అయిన నేరాలకు పాల్పడినట్లు కమిషనర్ విశ్వసించే వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారో, మాకు తెలియదు, కారణం ఏమిటంటే, సెక్షన్ 69(1) ఆఫ్ CGST ఆక్ట్ 2017 అలాంటి కేసుల్లో అరెస్టు చేసే అధికారం పొందుపరచలేదు.*
>
> *35. CGST చట్టం, 2017 లోని సెక్షన్ 69 (1) ప్రకారం అరెస్టు చేసే అధికారం కాగ్నిజబుల్ మరియు నాన్ బెయిలబుల్ నేరాలకు మాత్రమే పరిమితం అనే వాస్తవాన్ని, సెక్షన్ 69 యొక్క సబ్–సెక్షన్ (2) ద్వారా కూడా ధృవీకరించారు, ఇది అరెస్టు చేసిన వ్యక్తికి అరెస్టు యొక్క కారణాలను తెలియజేయడానికి మరియు 24 గంటల్లో మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి బాధ్యత వహిస్తుంది. అరెస్టు చేసిన అధికారికి, అరెస్టుకు గల కారణాలను అరెస్ట్ అయిన వ్యక్తికి తెలియజేయడం మరియు 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం, సిజిఎస్టి చట్టం, 2017 లోని సెక్షన్ 69 లోని సబ్–సెక్షన్ (2) నుండి కాగ్నిజబుల్ మరియు నాన్ బెయిలబుల్ నేరాలకు మాత్రమే సంబంధించిన CGST చట్టం, 2017 లోని సెక్షన్ 132 (5) వరకు సహ–సంబంధం కలిగి ఉంటుంది.*

36. అయితే, ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, CGST చట్టం, 2017 లోని సెక్షన్ 69 లోని సబ్ సెక్షన్ (3) లోని క్లాజులు (a) మరియు (b) పూర్తిగా నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్గా సూచించబడిన నేరాలకు అరెస్టయిన వ్యక్తుల కేసులను మాత్రమే వివరిస్తాయి. "క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ యొక్క నిబంధనలకు లోబడి ఉంటుంది" అనే పదబంధం సబ్ సెక్షన్ (3)లో మాత్రమే ఉపయోగించబడుతుంది, ఇది నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ నేరానికి పాల్పడినట్లు విశ్వసించబడే వ్యక్తిని అరెస్టు చేసిన తర్వాత అనుసరించాల్సిన ప్రక్రియ గురించి మాత్రమే పూర్తిగా వ్యవహరిస్తుంది. సబ్-సెక్షన్ (3) లోని క్లాజ్ (a) అరెస్టు చేసే అధికారికి రెండు ఆప్షన్లను ఇస్తుంది, అవి, స్వయంగా బెయిల్ మంజూరు చేయడం లేదా అరెస్టయిన వ్యక్తిని మేజిస్ట్రేట్ కస్టడీకి పంపడం, క్లాజ్ (b) ఒక పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ అధికారి, డిప్యూటీ కమిషనర్ లేదా అసిస్టెంట్ కమిషనర్ (జిఎస్టి) ద్వారా నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ నేరాల కేసులో అరెస్టయిన వ్యక్తిని బెయిల్ పై విడుదల చేయడానికి అధికారాలను ఇస్తుంది.

37. మరో మాటలో చెప్పాలంటే, CGST చట్టం, 2017 లోని సెక్షన్ 69 (1) కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ నేరానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయమని ఆదేశించడానికి కమిషనర్కు ఎటువంటి అధికారాన్ని ఇవ్వనప్పటికీ, CGST చట్టం, 2017 లోని సెక్షన్ 69 లోని సబ్-సెక్షన్ (3) బెయిల్ మంజూరు, కస్టడీ మరియు నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ నేరాలకు సంబంధించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి బెయిల్ మంజూరు చేసే ప్రక్రియ గురించి వివరిస్తుంది. అందువల్ల, CGST చట్టం, 2017లోని సెక్షన్ 132తో పాటు చదివిన సెక్షన్ 69లోని ఉప-సెక్షన్లు (1) మరియు (3) మధ్య కొంత అసమానత ఉంది.

38. CGST చట్టం, 2017 లోని సెక్షన్ 69 తో ఉన్న మరో ఇబ్బంది ఏమిటంటే, కాగ్నిజబుల్ మరియు నాన్ బెయిలబుల్ నేరాల విషయంలో అరెస్టు మరియు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే అధికారాన్ని వివరించే సెక్షన్ 69 యొక్క ఉప-సెక్షన్లు (1) మరియు (2) "CrPC నిబంధనలకు లోబడి" అనే పదబంధాన్ని ఉపయోగించలేదు. నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ నేరాలకు సంబంధించి అరెస్టు మరియు బెయిల్ మంజూరుకు సంబంధించి సెక్షన్ 69 యొక్క సబ్-సెక్షన్ (3) లో మాత్రమే ఈ

పదబంధాన్ని ఉపయోగించబడింది, అయితే, నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ నేరాలకు సంబంధించి అరెస్టు చేసే అధికారం స్పష్టంగా ఇవ్వబడలేదు.

39. CGST చట్టం, 2017 లోని సెక్షన్ 132 లోని సబ్-సెక్షన్ (4) ప్రకారం, సెక్షన్ 132 (1) లోని క్లాజులు (a) నుండి (d) వరకు ఉన్నవి మినహా, ఈ చట్టం కింద అన్ని నేరాలు CrPCలో ఉన్నప్పటికీ, నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ పరిగణలోకి తీసుకోబడతాయి. అదనంగా, CGST చట్టం, 2017 లోని సెక్షన్ 67 (10) శోధన మరియు స్వాధీనంకు సంబంధించిన CrPC నిబంధనలు ఈ చట్టం కింద శోధనలు మరియు స్వాధీనమునకు వర్తిస్తాయి, CGST చట్టం, 2017 కు దరఖాస్తులో CrPC సెక్షన్ 165 (5) లో కనిపించే "మేజిస్ట్రేట్" అనే పదానికి బదులుగా, "కమిషనర్" అనే పదం ఉంటుంది.

40. అందువల్ల, (1) CGST చట్టం, 2017 లోని సెక్షన్ 69 (1) కాగ్నిజబుల్ మరియు నాన్ బెయిలబుల్ నేరాలకు పాల్పడినట్లు భావించే వ్యక్తులకు మాత్రమే అరెస్టు చేయడానికి అధికారం ఇస్తుంది, కానీ CGST చట్టం, 2017 లోని సెక్షన్ 69 (3) నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ నేరాలకు సంబంధించి అరెస్టయిన వ్యక్తులకు కూడా బెయిల్ మంజూరు మరియు బెయిల్ మంజూరు చేసే ప్రక్రియతో వ్యవహరిస్తుంది మరియు (2) CGST చట్టం, 2017 లోని సెక్షన్ 67 (10) ప్రకారం GST కమిషనర్కు శోధన మరియు స్వాధీనము చేసే అధికారాలు ఉన్నాయి, CrPC, 1973 సెక్షన్ 165 లో అందించిన విధంగానే, పిటిషనర్లు CrPC సెక్షన్ 41 మరియు 41 A కింద చర్యలు తీసుకోలేరని, అదనపు సొలిసిటర్ జనరల్ వాదన సరైనది కాకపోవచ్చు.

41. సాక్షులకు సమన్లు జారీ చేయడానికి, పత్రాల సమర్పణకు, CGST చట్టం, 2017 కింద విచారణ జరిపే సరైన అధికారిని సివిల్ కోర్టులా పరిగణిస్తున్నప్పటికీ, ఈ చట్టంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా CrPC ప్రస్తావన ఉన్న మరో నాలుగు సూచనలు ఇవ్వబడినాయి. అవి (1) CGST చట్టం, 2017లోని సెక్షన్ 67(10) కింద శోధన మరియు స్వాధీనంకి సంబంధించి Cr.P.C., (2) నాన్ కాగ్నిజబుల్, బెయిలబుల్ నేరానికి

సంబంధించి అరెస్టయిన వ్యక్తికి బెయిల్ మంజూరుకు సంబంధించి సెక్షన్ 69లోని సబ్-సెక్షన్ (3) కింద CrPC ప్రస్తావన, (3) CGST చట్టం, 2017 లోని సెక్షన్ 132 (1) లోని క్లాజులు (a) నుండి (d) వరకు పేర్కొన్న వాటిని మినహాయించి అన్ని నేరాలను నాన్ కాగ్నిజబుల్ మరియు బెయిలబుల్ గా చేసేటప్పుడు సెక్షన్ 132 (4) లో CrPC గురించి ప్రస్తావించడం మరియు(4) CGST చట్టం, 2017 లోని సెక్షన్ 70 (2) లో IPC సెక్షన్ 193 మరియు 228 లను ప్రస్తావించడం. అందువల్ల, CGST చట్టం, 2017 లోని సెక్షన్ 69 (3) దృష్ట్యా, CrPCలోని సెక్షన్లు 41 మరియు 41 A లో కనిపించే అరెస్టు నుండి పరిమిత రక్షణపై పిటిషనర్లు వెనక్కి తగ్గలేరని అదనపు సొలిసిటర్ జనరల్ వాదన సరైనది కాకపోవచ్చు. ముందుగా సూచించినట్లుగా, క్రిమినల్ ప్రొసీజర్ (సవరణ) చట్టం, 2008 కోడ్‌లోని సెక్షన్ 6 ద్వారా Cr.P.C.లో సెక్షన్ 41-A చొప్పించబడింది. సెక్షన్ 41A Cr.P.C.లోని సబ్-సెక్షన్ (3) ప్రకారం, హాజరు కావడానికి నోటీసుకు కట్టుబడి ఉన్న వ్యక్తి మరియు సమన్లు చేసే అధికారి ముందు హాజరు కావడానికి, నోటీసుకు కట్టుబడి ఉన్న వ్యక్తిని అరెస్టు చేయరాదు. వాస్తవానికి, సెక్షన్ 41A(1) Cr.P.C. కింద ఒక పోలీసు అధికారికి విధించబడిన విధి, గుర్తించదగిన నేరానికి సంబంధించి విచారణకు ఒక వ్యక్తిని పిలిపించడం, ఇది CGST చట్టంలోని సెక్షన్ 70(1)లో గణనీయంగా పొందుపరచబడింది. ఒక వ్యక్తిని అరెస్టు చేయమని ఆదేశించే అధికారాన్ని కమిషనర్ కు కల్పించే సెక్షన్ 69(1)లో CrPC సెక్షన్ 41 మరియు 41Aలో పొందుపరిచిన రక్షణలు లేనప్పటికీ, CGST చట్టంలోని సెక్షన్ 70(1) ఆకస్మిక పరిస్థితిని చూసుకుంటుందని మేము భావిస్తున్నాము.

42. ఏదేమైనా, ఒక వ్యక్తి కాగ్నిజబుల్ మరియు నాన్ బెయిలబుల్ నేరానికి పాల్పడ్డాడని కమిషనర్ విశ్వసించడానికి కారణాలు ఉన్న తరుణములో, Cr.P.Cలోని సెక్షన్ 41 మరియు 41Aలో అందించిన విధంగా, ఒక వ్యక్తిని అరెస్టు చేయడానికి ముందు రక్షణ చర్యలను దృష్టిలో ఉంచుకోవాలని మేము భావిస్తున్నాము.

43. కానీ, Cr.P.C.లోని సెక్షన్ 41A(3) అరెస్టుకు వ్యతిరేకంగా సంపూర్ణముగా తిరుగులేని హామీని అందించదని గుర్తుంచుకోవాలి. హాజరు

నోటీసులను పాటించినప్పటికీ, ఒక పోలీసు అధికారి స్వయంగా సెక్షన్ 41 A (3) CrPC ప్రకారం, నమోదు చేయవలసిన కారణాల కోసం, ఒక వ్యక్తిని అరెస్టు చేయడానికి అర్హులు. ఈ దశలో, Cr.P.Cలోని సెక్షన్ 41A(3) మరియు 69(1) CGST చట్టం, 2017 మధ్య భాషలో తేడాను మనం గమనించవచ్చు. CrPC *సెక్షన్ 41 A(3) ప్రకారం సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయాలని పోలీసు అధికారి అభిప్రాయపడిన తర్వాత, కారణాలు నమోదు చేయాలి. దీనికి విరుద్ధంగా, సెక్షన్ 69(1) "నమ్మడానికి కారణాలు" అనే పదబంధాన్ని ఉపయోగిస్తుంది. "నమోదు చేయవలసిన కారణాలు" మరియు "నమ్మవలసిన కారణాలు" మధ్య చాలా వ్యత్యాసం ఉంది."*

19. ప్రతివాదులిద్దరూ తమ వాంగ్మూలాల నమోదు కోసం అధికారుల ముందు హాజరు కావడానికి మరో అవకాశం ఇవ్వడానికి మేము ఇప్పటికీ మొగ్గు చూపుతున్నాము. ప్రతివాదులు హాజరు కాకపోతే, సంబంధిత అథారిటీ చట్టానికి అనుగుణంగా ముందుకు సాగడానికి అవకాశం ఉంటుంది.

20. పైన పేర్కొన్న దృష్ట్యా, రెండు అప్పీళ్లు అనుమతించబడతాయి. 24.12.2018 తేదీన హైకోర్టు జారీ చేసిన ఉమ్మడి ఉత్తర్వులను కొట్టివేయబడతాయి.

21. పెండింగ్ లో ఉన్న దరఖాస్తు (లు), ఏవైనా ఉంటే, అవి పరిష్కరించబడ్డాయి.

[జె.బి.పార్దివాలా, న్యాయమూర్తి]

[ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తి]

న్యూఢిల్లీ;
17.07.2023